26 నుంచి ఐసెట్ కౌన్సెలింగ్
* సెప్టెంబరు 3న సీట్ల కేటాయింపు:

ఐసెట్ ద్వారా ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశానికి ఈ నెల 26 నుంచి కౌన్సెలింగ్ ప్రారంభం కానుంది. ఈ మేరకు తెలంగాణ ఐసెట్ ప్రవేశాల కన్వీనర్ డాక్టర్ ఎంవీ రెడ్డి షెడ్యూల్ జారీ చేశారు. ధ్రువపత్రాల పరిశీలనకు రాష్ట్రవ్యాప్తంగా 16 సహాయ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ నెల 30 వరకు కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.500, ఇతరులు రూ.1000 ప్రాసెసింగ్ రుసుం చెల్లించాల్సి ఉంటుంది. వెబ్ ఆప్షన్లు ఇచ్చుకున్న అభ్యర్థులకు సెప్టెంబరు 3న సీట్లు కేటాయిస్తారు.

**ధ్రువపత్రాలపరిశీలన షెడ్యూల్ ఇదీ..తేదీ- ర్యాంకు**

ఆగస్టు 26 -1-12 వేల వరకు
27 -12,001-24 వేలు
28 -24,001- 36 వేలు
29 -36,001- 50 వేలు
30 -50,001- చివరి ర్యాంకువరకు

వెబ్ఆప్షన్ల నమోదు షెడ్యూల్తేదీ -ర్యాంకు ఆగస్టు 26-27
1-12 వేల వరకు
27-28 12,001- 24 వేలు
28-29 24,001-36 వేలు
29-30 36,001- 50 వేలు
30-31 50,001- చివరి ర్యాంకు వరకు